

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 125 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 05, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# జయకేతన వీరుడు..
# జగ్జీవన్ రామ్ !



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



దళితుల ప్రాథమిక హక్కుల కోసం పోరాడిన మహానేత

దేశంలో అణగారిన వర్గాల హక్కులను రక్షించిన ఉత్తముడు

40 సంవత్సరాల కాలం పాటు సుదీర్ఘ రాజకీయాలను చేసిన నేత

ఇండో పాక్ యుద్ధంలో భారత్ కు విజయాన్ని అందించిన ఆదర్శప్రాయుడు

కుల వివక్షతను తట్టుకొని 40 ఏళ్ల పాటు రాజకీయంలో నిలదొక్కుకున్నాడు

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌తో సమానమైన పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు

భారత దేశ రాజకీయాల్లో దళిత వర్గానికి చెందిన ఆణిముత్యం జగ్జీవన్ రామ్

నాటి రాజకీయ నాయకుల్లో నిస్వార్థం

నేటి రాజకీయ నాయకుల్లో స్వార్థం ముదిరిపోయింది

ప్రతి సంవత్సరం జయంతిని గుర్తించుకునే విధంగా పోరాడిన వీరుడు

నేటి రాజకీయ నాయకులలో అలాంటి గుర్తింపు కనీసం ఊహించగలమా : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

భారతదేశ రాజకీయాలను ప్రభావితం చేసిన దళిత వర్గానికి చెందిన నాయకుల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒకరని డాక్టర్ బరిగెల శివ కొనియాడారు. అగ్రవర్ణాల రాజ్యాధిపత్యం ప్రభళించబడి ఏలుబడి కాలంలో దేశ రాజకీయాలు నడుస్తున్న సందర్భంలో బాబు జగ్జీవన్ రామ్ తన తగిన శైలిలో దేశ రాజకీయాలను శాసించారని అత్యధికంగా 40 ఏళ్ల కాలం పాటు దీర్ఘమైన రాజకీయాలను ప్రభావితం చేసిన నేతగా గుర్తింపు సాధించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల తరఫున నిలబడిన ప్రధాన నేతగా అభివర్ణించారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాటు సమాన పోరాటం చేయగలిగిన ప్రధాన నాయకులుగా గుర్తింపు సాధించడం గొప్పతనంగా భావించాలన్నారు. నాటి రాజకీయాలు ఎంతో కట్టుదిట్టంగా కఠినంగా ఉండేవని అలాంటిది ఏకంగా బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా దళితుల హక్కుల కోసం గంభీర స్వరాన్ని వినిపించిన ఉద్యమ పోరాట యోధునిగా ప్రత్యేకతలు సాధించారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా అనేక శాఖలో పని చేయడమే కాకుండా రక్షణ శాఖ మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసి 1971లో రెండవ పాక్ యుద్ధంలో రక్షణ మంత్రిగా పనిచేయడమే కాకుండా ఉప ప్రధానిగా సేవలందిస్తూ భారతదేశానికి అఖండమైన విజయాన్ని తీసుకొచ్చిన ఘనత సాధించిన దళిత మంత్రిగా ఎంతో ప్రఖ్యాత గాంచిన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. దళిత హక్కుల కోసం పోరాటాలు చేస్తూ దళితులకు సమాన హక్కులు కల్పించబడాలని తన జీవితాంతం పోరాటం చేయడం తన రాజకీయ

- మిగతా 2లో..

## బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలి: రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ నెల 6వ తేదీన రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో, ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. అధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలు, రద్దీ దృష్ట్యా విశాలమైన రోడ్లు ఉండేలా చూడాలని అన్నారు. ఆలయ పరిసరాల్లో విద్యుత్ వాహనాలు ఉపయోగించేలా చూడాలని పేర్కొన్నారు. ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు.



## అసమర్థత రిజిస్ట్రార్ రాజీనామా చేయాలి

అసాంఘిక శక్తితో రిజిస్ట్రార్కు ఇంత సన్నిహితమేంది
విద్యార్థుల సంక్షేమ వ్యతిరేక విధానాలకు పావులు కదుపుతున్నారు
సమస్యలను దాటివేయడంలో రిజిస్ట్రార్ దిట్టగా తయారయ్యారు
జర్నలిస్టులను సైతం బూతులు తిట్టించడానికి వెనుకాడని రిజిస్ట్రార్
శ్రీవిద్య కేసును పూర్తిగా తప్పుదారి పట్టిస్తున్నాడు
రిజిస్ట్రార్ ద్వంద వైఖరి మారకపోతే విశ్వవిద్యాలయానికి ప్రమాదమే
విద్యార్థులను వేధించి గోసపెట్టుకుంటున్న రిజిస్ట్రార్

2

## నిరుద్యోగం కారణంగా యువకుడు ఆత్మహత్య

3

## లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

4






## కారంచేడు ఘటన క్రైస్తవులను కళ్ళు తెరిపించింది

క్రైస్తవ సమాజమా మేల్కొనండి
ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవులను మేల్కొలిపింది
సరిగ్గా 41 సంవత్సరాల తర్వాత ఆంధ్ర రాజకీయాల్లో మళ్ళీ ఎలాంటి ప్రభావాలు చూస్తున్నాం
క్రైస్తవులు మేల్కొల్పోతే చాలా ప్రమాదం పొంచి ఉంది
బొజ్జ తారకం కత్తి పద్మారావు ప్రజా గేయ రచయిత గద్దర్ పోరాటాలు స్ఫూర్తిగా తీసుకోవాలి
క్రైస్తవులారా ప్రార్థనలతో సరిపెట్టుకోవడం కాదు ప్రశ్నించడం కూడా నేర్చుకోండి
క్రైస్తవ ఆస్తులను కబ్జాలు చేస్తున్నారు
క్రైస్తవుల ప్రాణాలను విచక్షణారహితంగా తీస్తున్నారు
క్రీస్తు కొరకు మనకు మనం సంఘటితం కావాలి
డాక్టర్ బరిగెల శివ

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# అసమర్థత రిజిస్ట్రార్ రాజీనామా చేయాలి

**అసాంఘిక శక్తితో రిజిస్ట్రార్కు ఇంత సన్నిహితమేంది**
**విద్యార్థుల సంక్షేమ వ్యతిరేక విధానాలకు పావులు కదుపుతున్నారు**
**సమస్యలను దాటివేయడంలో రిజిస్ట్రార్ దిట్టగా తయారయ్యారు**
**జర్నలిస్టులను సైతం బూతులు తిట్టించడానికి వెనుకాడని రిజిస్ట్రార్**
**శ్రీవిద్య కేసును పూర్తిగా తప్పుదారి పట్టిస్తున్నాడు**
**రిజిస్ట్రార్ ద్వంద వైఖరి మారకపోతే విశ్వవిద్యాలయానికి ప్రమాదమే**
**విద్యార్థులను వేధించి గోసపెట్టుకుంటున్న రిజిస్ట్రార్**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

విశ్వవిద్యాలయంలో అధికార కుర్చీని కాపాడుకోవడం కోసం రిజిస్ట్రార్ తో పాటు ఇతర అధికారులు శ్రీవిద్య విద్యార్థిని ఆత్మహత్యను రాజకీయ పావులుగా వాడుకుంటున్నారని విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున మండిపడుతున్నాయి.విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఎలాంటి నిజాయితీని ప్రదర్శించని రిజిస్ట్రార్ కేయూలో అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్నారని చివరకు జర్నలిస్టులను సైతం భయంకరమైన బూతులు తిట్టించడానికి వెనుకాడడం లేదని సాక్షాత్తు రిజిస్ట్రార్ కార్యాలయంలోనే ఇస్తారు అనే వ్యక్తి జర్నలిస్టులను వార్తలు రాస్తున్నారని “లం”కారం అనే పదాలు ఉపయోగిస్తూ బూతులు తిడుతుంటే రిజిస్ట్రార్ ఆనందపడుతూ నవ్వుకున్నాడని ఇంతటి దుర్మార్గమైన స్థితికి అధికారులు దిగజారడానికి ప్రధాన కారణం శ్రీవిద్యకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ వార్తలు రాస్తూ నిలదీస్తున్న రాష్ట్రస్థాయి జై భీమ్ జర్నలిస్టులపై విషపూరితమైన దుష్ప్రచారాలు చేయిస్తూనే బూతులు తిట్టిస్తూనే చివరకు దాడులు చేసే ప్రయత్నాలకు దిగజారుతుండడం ఎంతటి అధికార దుర్వినియోగమో కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ప్రతాప్ రెడ్డి దీనికి జవాబు చెప్పాలని జర్నలిస్టులతో పాటు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.శ్రీవిద్య మరణించి 20 రోజులు గడుస్తున్నప్పటికిని దాడిలో పాల్గొన్న వాళ్లను రక్షించడంతోపాటు పరోక్షంగా కీచకుని హస్తం ఉందని బయటకు పొక్కుతుండడంతో ఎలాగైనా వాన్ని కాపాడడం కోసం రిజిస్ట్రార్ పడుతున్న తాపత్రయం మామూలుగా లేదని విద్యార్థి సంఘాలు జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు.మొట్టమొదటి రోజు చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారుల ముందు హామీ ఇచ్చిన రిజిస్ట్రార్ మాట మార్చాడని తదుపరి కేయూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య మనోహర్ బృందంతో కమిటీ వేసి నివేదిక తెప్పించుకొని దానిని చెల్లుబాటు కాకుండా చేయడం కోసం కీచకునితో చేతులు కలిపి యూజీసీ పేరు చెబుతూ శ్రీవిద్య మరణవాంగ్మలాన్ని పక్కనపెట్టి మరో విచారణ కమిటీ వేసి తనకు అత్యంత సన్నిహితుడైన కీచకునిచే విచారణ జరిపిస్తూ తనకు తిరుగు లేదని తనని ఎవరేం చేయలేరని చివరకు తన అధికార పదవిని దక్కించుకోవడం కోసం కాపాడుకోవడం కోసం శ్రీవిద్య మరణంతో రాజకీయాలు ఆడటం విశ్వవిద్యాలయానికి తీరని మచ్చని తెచ్చిపెడుతుందని ఇదంతా గమనిస్తున్న వీసీ ప్రతాప్ రెడ్డి,రిజిస్ట్రార్ ఆడుతున్న నాటకంలో కీచకుడు కొనసాగిస్తున్న అక్రమాలలో తనకున్నటువంటి అత్యంత విలువైన పేరును చెడగొట్టుకుంటున్నారని విశ్వవిద్యాలయమే కాకుండా రాజకీయ నాయకులు పోలీసు వర్గాలు చివరకు ప్రభుత్వం కూడా విమర్శించే స్థాయికి చేరిపోతున్నాయని విద్యార్థి సంఘాలు వందలసార్లు తెలుపుతున్నప్పటికిని వీసీ ప్రతాపరెడ్డి పట్టించుకోకపోవడం ఇలాంటి విద్యార్థి సంక్షేమ వ్యతిరేక అధికారులతో పాలన కొనసాగించడం విశ్వవిద్యాలయం మనగడ నిలబడడం ఏమో కానీ విశ్వవిద్యాలయం నాశనం కావడం ఖాయమని విశ్వవిద్యాలయ సమాజం గొంతెత్తి మొత్తుకుంటుంది.ఇప్పటికే ఇస్తారు సోషల్ మీడియా గ్రూపులలో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై హెచ్చరిక మెసేజ్ లు పోస్ట్ చేస్తూ స్వయంగా రిజిస్ట్రార్ కార్యాలయంలో రాష్ట్రస్థాయి సీనియర్ జర్నలిస్టును బండ బూతులు తిట్టిన విషయం వివరణ కోసం కేయూ రిజిస్ట్రార్కు పలుమార్లు కాల్ చేయగా రిజిస్ట్రార్ సమాధానం చెప్పలేకుండా ఫోన్ ఎత్తకుండా ముఖం చాటేశారు.దీన్ని బట్టి చూస్తే అధికార పదవులు కాపాడుకోవడం కోసం కేసులో నుండి తప్పించుకోవడం కోసం కేయూ అధికారులు ఆడుతున్న డ్రామాలను ప్రభుత్వం పోలీస్ ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు జర్నలిస్టు మేధావులు పసిగట్టాలని శ్రీవిద్య కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## కేయూ ఇంజనీరింగ్ కాలేజీలో అయితేరా 2026’ పోస్టర్ విడుదల

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కేయూ వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి



వరంగల్, 04 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహించనున్న ‘అయితేరా 2026’ ఈవెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, ‘అయితేరా 2026’ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులు ఈ వేదికను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ, ఈవెంట్ ద్వారా కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 17, 18, 19 తేదీలలో నిర్వహించనున్న ‘అయితేరా 2026’లో టెక్నికల్, కల్చరల్ మరియు స్పోర్ట్స్ ఈవెంట్లు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డా. చి. రాధిక, డా. కె. సుమలత, డా. ఎం.డి. ఆసిమ్ ఇక్బాల్, డా. వి. మహేందర్‌తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# జయ కేతన వీరుడు జగ్జీవన్ రామ్

మొదటి పేజీ తరువాయి

జీవితంలో ప్రత్యేకంగా గుర్తింపు సాధించింది అన్నారు.సామాజికత సమానత్వం కోసం ఉద్యమాలు చేయడమే కాకుండా కరుడుగట్టిన కులాధిపతి రాజకీయ పోరులో కుల వివక్షతను ఎదుర్కొని నిలబడగలిగిన నాయకుడిగా మంచి పేరు సంపాదించుకున్నారన్నారు.ఆ రోజుల్లోనే సమాజంలో సమానత్వం అనేది లేకపోతే స్వతంత్ర్యం సాధించినప్పటికిని పెద్దగా గుర్తింపు ఏమీ ఉండదన్నది చాటిచెప్పిన నేతగా వెలుగులోనికి వచ్చారన్నారు.ప్రస్తుతం రాజకీయాలను ప్రభావితం చేస్తున్న దళిత నాయకులందరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని సూచించారు.నాడు జడ్జీవన్ రామ్ దళితుల హక్కుల కోసం పోరాడకపోతే ఆనాడే దళితులు అనే పదం లేకుండా పోయేదని బాబాసాహెబ్ అంబేద్కర్ తో సమానంగా దళితుల హక్కుల రక్షణ కోసం పోరాటం చేయడం వల్లనే అప్పటి నుండే దళితుల్లో చైతన్యం పెరిగి ఉన్నత విద్యలు చదువుకొని ఎంతో గొప్పగా ఎదిగారని అదంతా కేవలం ఇద్దరు పోరాట యోధులతో మాత్రమే సాధ్యమైందని ఈరోజు ఉన్నత హోదాలో రాజకీయ పదవుల్లో గాని అధికార పదంలో గాని ఉద్యోగ పదవుల్లో గాని కొనసాగుతున్న ప్రముఖులకు నాడు ఆలాంటి మహానుభావులు చేసిన పోరాటాలు గుర్తుకు రావడంలేదని తెలిపారు.కేవలం మానవత్వాన్ని చాటుకొని ఎదిగిన నేతలలో జగ్జీవన్ రామ్ ప్రధముడని గుర్తించాల్సి ఉంటుందన్నారు.పదవుల కోసం ఆశపడకుండా అధికారం కోసం ఆశపడకుండా దళిత వర్గాల ప్రజల కోసం కష్టపడి నిలబడినందున 1908లో జులై 5 జన్మించిన తనని ప్రతి సంవత్సరం దేశ ప్రజలు గుర్తించుకునే విధంగా తన చరిత్రను మర్చిపోకుండా రాసుకోగలిగినారంటే నాటి సేవలను మనం ఎంతగా ఆస్వాదించి అనుసరించాల్సి ఉంటుందో ప్రతి ఒక్కరం జ్ఞాపకం ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.నిమిత్తమాత్రానికో ఏదో ఆచరిస్తున్నాంలే అనే విధంగా జయంతులను జరుపుకుంటూ మన పబ్బం గడుపుకోవడం నేటి రాజకీయాల్లో ఎంతో ప్రభళి పోయిందని గుర్తు చేశారు.నేటి ఉన్నతాధికారులకు మహనీయుల జీవితాలను అనుసరించాలనే ఆలోచన లేకుండా పోవడం తీవ్రమైన విడ్డూరంగా ఉందన్నారు.దళిత వర్గాల్లో ప్రధానమైనవిగా ఎస్సీ మాదిగ ఎస్సీ మాల అని చెప్పుకుంటూ విభాగింపబడి గొడవలతో తారతమ్య భేదాలతో జీవిస్తున్నామే తప్ప దళితుల హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయలేకపోతున్నామని అందుకే దేశంలో దళితుల పరిస్థితి ఇంతటి అద్వాన స్థితికి దిగజారి పోయిందని గుర్తుకు చేశారు.నాటి రాజకీయాల్లో మహాత్మా గాంధీకి అంబేద్కర్ కు ససేమీరా అంటూ పడకపోయినప్పటికిని గాంధీ రాజకీయ ప్రభావంతో రాజకీయ అరగెట్రం చేసిన బాబు జగ్జీవన్ రామ్ రాజకీయ పదవుల్లో మాత్రం దళితుల హక్కులను రక్షించడానికి ఎక్కడా పక్షపాతం చూపలేదని ఎక్కడ వ్యక్తిగత స్వభావాన్ని కనపరచలేదని మన జీవితమంతా తెరిచిన తెల్లని పుస్తకంలో దళితుల రక్షణ కోసమే దళితుల హక్కుల కోసం దళితుల సమానత్వం కోసమే కులవక్షిత నిర్మూలన కోసమే పోరాటం చేశాడని ప్రత్యేకంగా అభినందించారు.ప్రస్తుత రాజకీయాల్లో ప్రభుత్వాల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిన ఎస్సీ మాలలు ఎస్సీ మాదిగలు విడగొట్టబడుతూ దళితుల హక్కులకు దూరంగా ఉంటే మిమ్ములను చట్టసభల్లోనికి పంపించినందుకు యావత్ దళిత జాతి ఇలాంటి కక్ష సాధింపులు అనుభవించక తప్పదన్నారు.ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మహనీయులను జ్ఞాపకం చేసుకుంటూ అనర్హులంగా జీవించడం కన్నా అర్హత కలిగి భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులలో భాగంగా రాజకీయ అధికార పదవులు అనుభవిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కనీసమైన కాపాడడానికి మానవత్వంతో మనసుపెట్టి పోరాటం చేయగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా కోట్ల మంది జనాభా కలిగిన దళితులలో అధికార పదవుల పట్ల వెంపర్లాడుతున్న రాజకీయ నాయకులని చూస్తున్నాం తప్ప ప్రజాసేవ కోసం దళితుల హక్కుల కోసం ఎలాంటి వివాదం లేకుండా పోరాటం చేయాలి అనే స్వభావం కలిగిన నాయకులను మాత్రం ఇప్పటికీ చూడలేకపోతున్నాం అన్నారు.ప్రజల విశ్వాసాన్ని సంపాదించడంలో వెనుకబడిపోతున్న దళిత నాయకులు ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తూ దళిత ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తుండడం చూస్తుంటే అలాంటి నాయకులు రాజకీయాల్లో ఎందుకు కొనసాగుతున్నారు అంటూ రాజకీయాలే సిగ్గుతో తలవంచుకుంటున్నాయని బాధపడ్డారు.అధికారం అనే పదవి దక్కడంతో దళిత వర్గీయుల పట్ల దళిత జాతుల పట్ల ఏమాత్రం విశ్వాసం కనపరుచని ప్రధాన నాయకులను దళిత సామాజిక వర్గాల్లో ఎంతోమందిని చూస్తున్నామని అలాంటి నేతల జీవితాలు చరిత్ర హీనంగా లిఖించబడతాయన్న సంగతిని మనం మర్చిపోయిన చరిత్ర గుర్తుపెట్టుకుని మరి గుర్తు చేస్తుందని అలాంటి చరిత్ర హీనమైన బ్రతుకు బ్రతకడం కన్నా రాజకీయాల నుండి తప్పుకోవడం మంచిదని హితర పలికారు.



# కారంచేడు ఘటన క్రైస్తవులను కళ్ళు తెరిపించింది





**క్రైస్తవ సమాజమా మేల్కొనండి**
**ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవులను మేల్కొలిపింది**
**సరిగ్గా 41 సంవత్సరాల తర్వాత ఆంధ్ర రాజకీయాల్లో మళ్ళీ ఎలాంటి ప్రభావాలు చూస్తున్నాం**
**క్రైస్తవులు మేల్కొల్పోతే చాలా ప్రమాదం పొంచి ఉంది**
**బొజ్జ తారకం కత్తి పద్మారావు ప్రజా గేయ రచయిత గద్దర్ పోరాటాలు స్ఫూర్తిగా తీసుకోవాలి**
**క్రైస్తవులారా ప్రార్థనలతో సరిపెట్టుకోవడం కాదు ప్రశ్నించడం కూడా నేర్చుకోండి**
**క్రైస్తవ ఆస్తులను కబ్జాలు చేస్తున్నారు**
**క్రైస్తవుల ప్రాణాలను విచక్షణారహితంగా తీస్తున్నారు**
**క్రీస్తు కొరకు మనకు మనం సంఘటితం కావాలి**
**డాక్టర్ బరిగెల శివ**



హన్మకొండ జై భీమ్ న్యూస్:-

గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాలను జ్ఞాపకం చేసుకొని శనివారం ఉదయం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ట్రైన్ సిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో హన్మకొండ సెంటినరీ బాప్టిస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వాహకులు సిబిసి చర్చ్ సంఘ కాపరులు సంఘ పెద్దల ఆహ్వానంతో రెండు నిమిషాల పాటు మాట్లాడే అవకాశం లభించడం ఎంతో గర్వకారణం.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ క్రైస్తవులు ఎదుర్కొంటున్న క్లిష్టమైన సమస్యల గురించి మాట్లాడారు.తన స్పందిస్తూ కారంచేడు ఘటన క్రైస్తవులను కనులు తెరిపించిందని 1985 జూలై 17న ప్రకాశం జిల్లా బాపట్ల లోనీ కారంచేడు ఉదాంతం క్రైస్తవుల పై జరిగిన దాడిని గుర్తు చేశారు.ఈ ఘటనలో దగ్గుపాటి వంశం వారు,మతోన్మాద పెనుభూతాన్ని అడ్డం పెట్టుకొని క్రైస్తవులైన ఎస్సీ మాలలను మాదిగలను విచక్షణారహితంగా దాడి చేసి 6 మంది క్రైస్తవులను ఘోరంగా హత్య చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మంచినీటి వ్యవహారంలో జరిగిన గొడవలో ముగ్గురు మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి వాళ్ళ జీవితాలను నాశనం చేసిన విషయాలను ఈ సందర్భంగా క్రైస్తవ సమాజానికి గుర్తు చేశారు.తను మాట్లాడుతూ 1980లో దళిత క్రైస్తవుల కోసం వాళ్ళ ప్రాణ రక్షణ కోసం అత్యధికమైన పోరాటాలు జరిగాయని అందులో భాగంగానే 1985లో జరిగిన కారంచేడు ఘటనలో కులవివక్షతను మత వివక్షత ఎదుర్కొని హత్యకు గురైన 6 గురు దుడ్డు మోషే,దుడ్డు రమేష్, తెల్ల యెహోషువ,తెల్ల మోషే తెల్ల మత్తయ్య దొడ్డు అబ్రహం అను క్రైస్తవులు భూస్వాముల దాడుల్లో గొడ్డలిచే నరకబడి చంపబడినారని తెలిపారు.క్రైస్తవుల కోసం జరిగిన పోరాటంలో దళిత మేధావులు ప్రముఖ న్యాయవాది బొజ్జ తారకం,కత్తి పద్మారావు,ప్రజా గాయకుడు గద్దర్,పెద్ద ఎత్తున పోరాటాలు చేసి క్రైస్తవుల హక్కులను రక్షించారని దేశవ్యాప్తంగా సమస్య తీవ్రతను చేర వేయబడే విధంగా కఠోరమైన పోరాటాలు చేయడమే కాకుండా 1985లో జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని ప్రముఖ న్యాయవాది బొజ్జ తారకం ఉమ్మడి రాష్ట్ర న్యాయవాద సభ్యత్వంతో పాటు ప్రభుత్వం న్యాయవాదిగా కొనసాగిన బొజ్జ తారకం ఒక్కసారిగా రాజీనామా చేయడంతో కేసులో ముద్దాయిలుగా ఉన్న 150 మంది ముద్దాయి లకు శిక్ష పడే విధంగా పోరాటం చేయడమే కాకుండా న్యాయపరంగా ఇట్టి కేసు దేశంలో 1989లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ఏర్పడటానికి దోహదపడిందని క్రైస్తవ సమాజానికి తెలిపారు.నాటినుండి క్రైస్తవులపై ఎస్సీ కులస్తులపై కులవివక్షతతో పాటు మతవివక్షత అనే ముద్రలు వేస్తూ నేటికీ దాడులు చేస్తున్నారని అందులో భాగంగానే పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య చేయబడ్డాడని దానిని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి రాజకీయాలకు వాడుకుందో ప్రపంచ క్రైస్తవులందరూ గమనించారని పేర్కొన్నారు.క్రైస్తవులలో ఐక్యత లోపించిందని ప్రధాన ప్రముఖులైన క్రైస్తవ పాస్టర్లను అకారణంగా హత్యలు చేయిస్తున్నప్పటికిని క్రైస్తవులంగా నోరు మెదపకుండా మౌనంగా ఉంటే సరిపోదు అని తెలిపారు.నిరంతరం ప్రశ్నించడం క్రైస్తవుల హక్కు లాగా భావించాలని తెలిపారు.సమాజాన్ని దేశాన్ని ప్రపంచాన్ని చైతన్య పరచడంలో క్రైస్తవులకు ఉన్న ప్రత్యేకత మరెవరికి లేదనేది బలంగా విశ్వసిస్తున్న సందర్భంలో క్రైస్తవులమంతా క్రైస్తవుల హక్కుల కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.రన్ ఫర్ జీసస్ కార్యక్రమం సందర్భంగా ప్రతిరోజు క్రైస్తవ సమాజం పై జరుగుతున్న దాడుల పట్ల అప్రమంతంగా ఉండాలని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన క్రైస్తవ సంఘాలకు సంబంధించిన ఆస్తులపై మతోన్మాదుల కండ్లు భూకబ్జాదారుల కండ్లు పడ్డాయని అలాంటి కబ్జాల నుండి క్రైస్తవ ఆస్తులను క్రైస్తవ భూములను క్రైస్తవ సంఘాలను,క్రైస్తవ సమాజాన్ని కాపాడడానికి జై భీమ్ సంస్థ యజమానిగా ఎంతో నిష్టతో కూడిన పోరాటాలు చేశామని గర్వంగా చెప్పగలమన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన క్రైస్తవ సంఘాలు క్రైస్తవ సమాజాన్ని ప్రభావితం చేయడం కోసం ఎంతో తీవ్రంగా కష్టపడుతున్నారని వాళ్ళందరి శ్రమను వృధా చేయకుండా క్రైస్తవులందరు విశ్వాసులంగా సమాజం పట్ల అంకితభావంతో నిలబడుతూ క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అంతే తీవ్రంగా ఎదుర్కొనుటకు, చేదిరించుటకు ప్రశ్నించుటకు అవసరమైతే మనల్ని మనం రక్షించుకోవడం కోసం తిరిగి దాడులు చేయడానికి కూడా వెనుకాడకూడదని ఈ సందర్భంగా తెలిపారు.క్రైస్తవుల హక్కుల కోసం చట్టసభల్లో చట్టబద్రత ఏర్పడే వరకు నిరంతర ప్రార్థనలు నిరంతర పోరాటాలు చేస్తూనే ఉండాలని ప్రశ్నించడం మన హక్కుగా మార్చుకోవడంతో పాటు రాజకీయంగా ఎదగడం కోసం చట్టసభల్లో మన స్వరం వినిపించడం కోసం ఐక్యంగా నిలబడి ఉద్యమించాలని తెలిపారు.రోమా సామ్రాజ్య పాలకులు యేసుక్రీస్తును ఎంతటి శ్రమకు గురి చేశారో అలాంటి దేవదేవున్ని విశ్వసిస్తున్న క్రైస్తవులను దాడులు చేస్తున్నారని ప్రస్తుతం క్రైస్తవ సమాజం గడ్డు కాలమైన కష్టాల్లో కూరుకుపోయిందని మొదటగా మన ప్రార్థన శక్తితో దానిని సాధించుకుంటూ చట్టపరమైన హక్కుల కోసం నిరంతరం ప్రార్థన శక్తితో కూడి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.



# మహనీయుల జయంతుల సందర్భంగా ప్రజల్లో చైతన్యం పెంపు అవసరం

**ఏప్రిల్ మాసాన్ని మహనీయుల స్ఫూర్తి మాసంగా నిర్వహించాలి: అంకెశ్వరపు రామచందర్ రావు**

**హన్మకొండ, 04 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

దేశం ఈరోజు అభివృద్ధి పథంలో సుఖశాంతులతో ముందుకు సాగుతున్నదానికి కారణం అనేక మహనీయుల త్యాగాలు, పోరాటాలు, అహర్నిశలు చేసిన కృషేనని హనుమకొండ జిల్లా మహనీయుల ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ అంకెశ్వరపు రామచంద్రరావు పేర్కొన్నారు. వారి సేవలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో తీవ్ర వివక్షలు, అవమానాలు ఎదుర్కొంటూ కూడా విద్య ద్వారా ఎదిగి, ప్రపంచ స్థాయి ప్రతిభను చాటుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు అపారమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగుతోందని తెలిపారు. ఏప్రిల్ మాసంలో పలు మహనీయుల జయంతులు జరుపుకుంటున్న నేపథ్యంలో, ఈ నెలను "మహనీయుల స్ఫూర్తి మాసం"గా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 5న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహిళా విద్యకు పునాది వేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, అలాగే ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ మహనీయులందరూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేశారని, వారి కృషి వల్లనే బడుగు బలహీన వర్గాలకు హక్కులు, సమానత్వం, గౌరవం లభించాయని తెలిపారు. రాజ్యాంగం ద్వారా అందించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్వహించే జయంతి కార్యక్రమాలను కేవలం సెలవు దినంగా భావించకుండా, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మహనీయుల ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా సమాజంలో ఆహారం, నివాసం, విద్య వంటి ప్రాథమిక అవసరాలకు దూరంగా ఉన్న వర్గాలను ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెలలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించాలని అంకెశ్వరపు రామచంద్రరావు కోరారు.



## హనుమకొండలో కేజీబీవీల్లో ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



**హన్మకొండ, 04 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ)లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. జిల్లా విద్యాశాఖ కార్యాలయం వెల్లడించిన ప్రకారం, టి.జి.ఆర్.జె.సి సెట్ -- కేజీబీవీ (వైఐఓఈ) -- 2026 ప్రవేశ పరీక్షను మే 3, 2026న నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 93 కేజీబీవీలలో ఎంపీసీ, బీపీసీ, సీఈసీ గ్రూపులలో ప్రవేశాల కోసం ఈ పరీక్ష నిర్వహించబడుతుంది. అభ్యర్థులు మార్చి 16 నుంచి ఏప్రిల్ 15 వరకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు రూ.200గా నిర్ణయించారు. హనుమకొండ జిల్లా పరిధిలోని యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ అఫ్ ఎక్సలెన్స్ (వైఐఓఈ) సెంటర్లలో విద్యార్థులకు ఐఐటీ - జెఈఈ, నీట్, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ సెంటర్లలో ఎంపీసీ, బీపీసీ, సీఈసీ కోర్సులు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులకు ఉచిత, నాణ్యమైన విద్యతో పాటు హాస్టల్ సౌకర్యం, పోషకాహార భోజనం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన, పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్, లైబ్రరీ, సైకాలజీ క్లాసులు, క్రీడలు, యోగా, మార్షల్ ఆర్ట్స్ వంటి అనేక సౌకర్యాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన శిక్షణ సెంటర్లలో కమలాపూర్‌లో ఎంపీసీ (ఐఐటీ - జెఈఈ), ఇనవోలులో బీపీసీ (నీట్), ధర్మసాగర్‌లో సిఈసి (క్లాట్) కోర్సులు అందించబడతాయి. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్వీ గిరిరాజ గౌడ్ సూచించారు. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్ లేదా ఇచ్చిన హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఇంటి వద్దనే విద్య సేవలపై జిల్లా విద్యాశాఖాధికారి సమీక్ష



**వరంగల్, 04 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో భాగంగా పాఠశాలకు హాజరుకాలేని దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న ఇంటి వద్దనే విద్య సేవలను జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు సమీక్షించారు. ప్రతి శనివారం సమ్మిళిత విద్య ఉపాధ్యాయులు (ఐఈఆర్పీలు) ద్వారా ఈ సేవలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని వల్లబ్ నగర్ ప్రాంతానికి చెందిన మస్తిష్క పక్షవాతం బాధపడుతున్న విద్యార్థి చరణ్ నికేష్ ఇంటిని అధికారులు సందర్శించారు. విద్యార్థికి అందుతున్న సేవలపై అతని తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్, సీఎంఓ డాక్టర్ కట్ల శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. ఇంటి వద్దనే విద్య కార్యక్రమం ద్వారా తీవ్ర, అతి తీవ్ర వైకల్యం ఉన్న విద్యార్థులకు రోజువారీ జీవన నైపుణ్యాలు నేర్పించడం ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది. స్నానం చేయడం, తల దువ్వుకోవడం, పళ్ళు తోముకోవడం, ఆహారం తీసుకోవడం, టాయిలెట్ వినియోగం, నడవడం, బట్టలు ధరించడం వంటి ప్రాథమిక అలవాట్లపై తల్లిదండ్రులకు మార్గదర్శనం చేస్తున్నారు. దీనివల్ల దివ్యాంగ విద్యార్థులు స్వయంగా కొన్ని పనులు చేసుకునే సామర్థ్యం పొందుతున్నారు. అదనంగా, ఫిజియోథెరపీ సేవలను ముందస్తుగా అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్య మెరుగుదలకు సహకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా లభించే అన్ని రకాల సహాయాలు ప్రతి అర్హ విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మిళిత విద్య ఉపాధ్యాయురాలు (ఐఈఆర్పీ) సుచరిత పాల్గొని విద్యార్థికి అవసరమైన శిక్షణను అందిస్తున్నారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల( స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో శనివారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ.బి.చంద్రమౌళి బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళు లు అర్పించి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని, సంఘసంస్కర్త, అత్యధిక కాలం పని చేసిన కేంద్ర మంత్రివర్యులు, దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ డా సురేష్ బాబు, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం. అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఆర్ రత్నమాల, ఈ. కవిత, అధ్యాపకులు పీ.డీ. సుజాత, ఎస్. మధు, డా. రామకృష్ణారెడ్డి, డా. లఖాన్ సింగ్, డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్, డా.పి. అరుణ తదితరులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజీఎం ఆసుపత్రిలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ

**వైద్య సేవల మెరుగుదలకు ఆదేశాలు**





**వరంగల్, 04 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలోని ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను స్వయంగా పరిశీలిస్తూ, రోగులకు అందుతున్న సేవల స్థితిగతులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని పలు వార్డులు, అత్యవసర విభాగం, ఔట్‌పేషంట్ (ఓపి) విభాగాలను సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై అభిప్రాయాలు సేకరించారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, ఔషధాల లభ్యత, సిబ్బంది సమయపాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. అలాగే రోగులకు సౌకర్యవంతమైన, భద్రమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డీబీసీడీఓ పుష్పలత, ఆర్డీఓ సుమా, ఎంజీఎం, కేఎంసి సూపరింటెండెంట్స్ హరీష్ చంద్ర రెడ్డి, సంధ్య, ఫుడ్ సేఫ్టీ అధికారి, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, ఆర్ఎంఓలు, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అభద్రతా భావానికి నిదర్శనం ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకురాలు కొమరం ధనలక్ష్మి

**మంగపేట ఏప్రిల్ 04: జైభీమ్ న్యూస్**



తాడ్వాయి మండలం మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ములుగు జిల్లా బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి మండిపడ్డారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మానవత్వం లేని రాజకీయం మేడారం జాతరలో పనుల లోపం కారణంగా ఒక పసివాడి కాలు విరిగి అంగవైకల్యం ఏర్పడితే, పుట్టెడు దుఃఖంలో ఉన్న పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని లక్ష్మణ్ బాబు గారు పరామర్శించారని ఆమె తెలిపారు.ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తే, దానిని కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటని విమర్శించారు.ప్రజల మనిషి లక్ష్మణ్ బాబు జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తూ లక్ష్మణ్ బాబు గారు ప్రజలతో మమేకమవుతున్నారని కొనియాడారు. వారి సేవా కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్ లక్ష్మణ్ బాబు సుడిగాలి పర్యటనలు, ప్రజల్లో ఆయనకు పెరుగుతున్న ఆదరణ చూసి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోతుందనే భయం ఆ పార్టీ నాయకుల్లో మొదలైందని ధనలక్ష్మి ఎద్దేవా చేశారు.అభివృద్ధి ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, కేవలం విమర్శల కోసమే విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు.

## జాతీయ పాత్రికేయుల సదస్సుకు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఆహ్వానం




**హన్మకొండ, 04 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ వేదికగా ఏప్రిల్ 23, 24 తేదీల్లో నిర్వహించనున్న "నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా)" జాతీయ కార్యవర్గ సమావేశాలు, "రాజ్యాంగం -- సవాళ్లు -- మీడియా పాత్ర" అనే అంశంపై జరగబోయే జాతీయ సెమినార్‌కు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. శుక్రవారం రోజున కుడా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ (టీఎస్‌జేయూ) అధ్యక్షులు నారగానీ పురుషోత్తం, యూనియన్ సభ్యులు కలిసి ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జరగబోయే సమావేశాల ప్రాముఖ్యత, కార్యక్రమ విశేషాలు, అలాగే ప్రస్తుత కాలంలో మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లపై జరగనున్న చర్చల అంశాలను వివరించారు. ఈ జాతీయ స్థాయి సమావేశాలు పాత్రికేయ రంగానికి దిశానిర్దేశం చేసే విధంగా, రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్రను విశ్లేషించే వేదికగా నిలవనున్నాయి.

## నిరుద్యోగం కారణంగా యువకుడు ఆత్మహత్య

**కాజీపేట, 04 ఎప్రిల్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**



ప్రశాంత్ నగర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా నివాసం ఉంటున్న అభినవ్ (29) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీటెక్ పూర్తి చేసిన అభినవ్ గత నాలుగు సంవత్సరాలుగా నిరుద్యోగిగా ఇంట్లోనే ఉంటూ, ఉద్యోగం లేకపోవడంతో కొంతకాలంగా మానసిక ఆందోళన (డిప్రెషన్)కు గురైనట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్‌షీట్‌తో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని తన జీవితం ముగించుకున్నాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి చెలుకపల్లి సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# తెలంగాణ ఇంటి పెద్దపై దాడి ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు!

**అధికారం అండతో అరాచకాలు చేస్తే ప్రజలు క్షమించరు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ఏటూరునాగారం ఏప్రిల్ 04:జైభీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు జరిపిన దాడిని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం అండతో అరాచకాలకు పాల్పడటం కాంగ్రెస్ నైజమని ఆయన మండిపడ్డారు.రాజకీయ పతనం అభివృద్ధిని చూపించి ప్రజల మనసు గెలవాల్సింది పోయి, భౌతిక దాడులతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనం. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందని లక్ష్మణ్ బాబు విమర్శించారు.ఆయనే ఒక చరిత్ర: కేసీఆర్ గారు అంటే ఒక వ్యక్తి కాదు, ఒక వ్యవస్థ. తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టిన ధీశాలి ఆయన. అలాంటి ఉద్యమ నేత కార్యాలయంపై రాళ్లు వేసి భయపెట్టాలనుకోవడం మీ అవివేకమే అవుతుంది. దాడులు చేసే కొద్దీ బిఆర్ఎస్ పార్టీ మరింత ఉధృతంగా పోరాడుతుందే తప్ప వెనక్కి తగ్గదు.ప్రజల పక్షాన పోరాటం: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మరల్చడానికే ఇలాంటి దాడులకు తెరలేపుతోంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా రైతుల కోసం, సామాన్యుల కోసం బిఆర్ఎస్ గొంతుక వినిపిస్తూనే ఉంటుంది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం. ఈ రోజు మీరు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు మీ దాడులకు రెట్టింపు స్థాయిలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తక్షణమే ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను కాంగ్రెస్ నాయకత్వం ఆపాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు ప్రజాక్షేత్రంలో గట్టిగా సమాధానం చెబుతాయని లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు.కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు.

# ప్రభుత్వం పై మంత్రి సీతక్క పై బూరుదా జల్లుడు మానుకోవాలి

**బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ గుమ్మడి సోమయ్య రాష్ట్ర పంచాయతీ శాఖ డైరెక్టర్ మండిపడ్డారు**


**మంగపేట ఏప్రిల్, 04: జైభీమ్ న్యూస్ న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు విలేకర్లతో తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతు ప్రమాధాన్ని పాలకులకు అంతగట్టే బుద్దిని మార్చుకోవాలి ప్రమాదం జరుగుతే ప్రభుత్వం చేసింది అనే విదంగా ప్రచారం చేసే మాటలు మానుకోవాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం ప్రభుత్వం పై మంత్రి సీతక్క పైన బురద జల్లాలి అనే పద్ధతి మార్చుకోవాలి గతం లో బిఆర్ఎస్ పార్టీ ఉనికి లేదు శవ రాజకీయాలు చేస్తున్నారు యాదృచికంగా ఇన్సిడెంట్ జరుగుతే వారి స్వభావాల కోసం చిల్లర రాజకీయాలు చేయడం సరికాదు ప్రమాదని గురై అంగవైకల్యంతో తల్లాడుతున్న చిన్నారిని చూసి కంటతడి పెట్టే వాల్చింది పోయి సోషల్ మీడియాలో మెసేజ్లు పెట్టి కృత్రిమ ఆనందం పొందుతున్నారు ఇదేనేమో టిఆర్ఎస్ బరితెగించే రాజకీయం.

# గ్రామ గ్రామాల్లో ప్రజలకు అండగా భూక్య జంపన్న సేవలు


**రామచంద్రపురంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం**



**మల్లంపల్లి ఏప్రిల్ 04:జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మాలంపల్లి మండలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని సేవలందిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. మల్లంపల్లి మండలంతో పాటు ములుగు జిల్లా కేంద్రం మారుమూల గ్రామాల్లోనూ ఆయన ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిరంతరం. కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. శారదా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, ములుగు వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ ప్రశాంత్ నేతృత్వంలోని వైద్య బృందం పాల్గొని ప్రజలకు సేవలందించింది. డాక్టర్ రవళి, తిరుపతి రావు నవీన్ (ఫార్మాసిస్ట్), ఎండీ సలీం చందన,(నర్స్), మల్లారెడ్డి తదితరులు శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించారు. బీపీ, షుగర్, ఆక్సిజన్ స్థాయిల వంటి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారు. వైద్య సేవలు గ్రామానికి చేరడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ భూక్య జంపన్న సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, గ్రామాల్లో ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం తన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆరోగ్యం తనకు ముఖ్యమని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. ప్రజల మధ్యే ఉండి, వారి అవసరాలను గుర్తించి సేవలందిస్తున్న నాయకుడిగా భూక్య జంపన్న ములుగు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజ్మీర రాజేష్, సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి బిఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజమౌళి యల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం





**ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి సందర్శనతో యువతలో వెల్లివిరిసిన సేవాభావం**

**గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం**

**పక్షుల సంరక్షణపై అవగాహన**

**ప్రతి ఇంట్లో నీటి పాత్రలు ఏర్పాటు చేయాలి**

**మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం**

**హసన్ పర్తి, 04 ఏప్రిల్ 2026 (జై బీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని నాగారం గ్రామంలో కాకతీయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. గ్రామీణాభివృద్ధి, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ వంటి లక్ష్యాలతో నిర్వహిస్తున్న ఈ శిబిరం గ్రామంలో చైతన్యాన్ని నింపుతోంది. ఈ సందర్భంగా ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి శిబిరాన్ని సందర్శించి వాలంటీర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధికా తిప్పాని మార్గదర్శకత్వంలో విద్యార్థులు శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి, అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. డాక్టర్ రాధికా తిప్పాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ, “సమాజంలో మానవత్వం అనే వైరస్‌ను వ్యాప్తి చేయాలి. ఎన్ఎస్ఎస్ మోటో ‘నాట్ మీ బట్ యూ’ ప్రతి ఒక్కరి జీవన విధానంగా మారాలి” అని అన్నారు. యువత వృద్ధుల సేవ, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. గ్రామ సర్పంచ్ సందల లావణ్య సంతోష్ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ శిబిరం గ్రామాభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వాసంతి విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించడంలో ఇలాంటి శిబిరాల ప్రాముఖ్యతను వివరించారు. ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్ఐ రవి యువతకు చట్టాలపై అవగాహనతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా పుడమితల్లి సంస్థ అధ్యక్షుడు వేణుగోపాల్ గ్రామానికి 100 మొక్కలను విరాళంగా అందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. “ప్రతి పుట్టినరోజుకు ఒక మొక్క” అనే లక్ష్యాన్ని



ప్రోత్సహించారు. వేసవిలో పక్షుల సంరక్షణపై డాక్టర్ రాధికా తిప్పాని అవగాహన కల్పిస్తూ, ప్రతి ఇంట్లో నీటి పాత్రలు ఏర్పాటు చేయాలని సూచించారు. మొత్తంగా, నాగారం ఎన్ఎస్ఎస్ శిబిరం యువతలో సేవాభావం, సామాజిక చైతన్యం, పర్యావరణ బాధ్యతలను పెంపొందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.

# పరకాల ఎడ్యుకేషన్ హబ్‌గా రూపుదిద్దుకోనుంది

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





**పరకాల, 04 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

పరకాల పట్టణాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. శనివారం పరకాల పట్టణంలోని రాజుపేటలో నూతనంగా నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను ఎమ్మెల్యే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ ఆధునిక పాఠశాల ద్వారా స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి, 18 నెలల్లో పాఠశాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. అలాగే, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు పారదర్శకంగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భార్యతో కలిసి సీఐడీ విచారణకు హాజరైన కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. జనవరి 29న సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా హుజూరాబాద్‌లో రోడ్డుపై బైఠాయించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారన్న ఆరోపణలపై నమోదైన కేసులో ఆయన విచారణను ఎదుర్కొంటున్నారు. పోలీస్ కమిషనర్ ను దూషించారనే ఆరోపణలతో కేసు నమోదు చేశారు. ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేయడంతో, అధికారులు కౌశిక్ రెడ్డితో పాటు ఆయన భార్యకు కూడా నోటీసులు జారీ చేశారు. దీంతో ఇరువురు విచారణకు హాజరుకాగా, సీఐడీ డీఎస్పీ రంగస్వామి వారిని విచారిస్తున్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. హుజూరాబాద్‌లోని డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా తాను చేపట్టదలచిన నిరసనను అడ్డుకోవడానికే, కావాలని నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారని ఆరోపించారు.

# బర్తపురం నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచన మేరకు**



**తాడ్వాయి ఏప్రిల్ 04: జైభీమ్ న్యూస్**

తాడ్వాయి మండలానికి చెందిన భర్తపురం నరేష్ తండ్రిగారు బర్తపురం కొమురయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి భర్తపురం కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పార్టీ తాటి కృష్ణ భర్తపురం నరేష్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ధైర్యాన్ని కల్పించి భర్తపురం కొమరయ్య ఆత్మ శాంతించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ తాడ్వాయి మాజీ జెడ్పిటిసి పులుసం సరోజన పురుషోత్తం తాడ్వాయి సర్పంచ్ కొట్టెం ప్రవళిక గున్ను చిట్టి మల్ల సమ్మయ్య ఆలేటి ఇంద్రారెడ్డి యలవర్తి శ్రీనివాసరావు డాక్టర్ సాంబయ్య రాధ పటేల్ వనజ తదితర నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, 04 ఎప్రిల్ 2026(జై బీమ్ న్యూస్)**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలోని శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి ఇవి ప్రధాన కారణమవుతున్నాయని తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్‌తోనే పనిచేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ జరుగుతున్నట్టు గమనిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, అలాగే కంట్రోల్ రూమ్ నంబర్ 8712685257కు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా


# ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి




## కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశం

**హన్మకొండ, 04 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహించనున్న ఆరోగ్య వారోత్సవాలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6న ఫుడ్ సేఫ్టీపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ఆహార కల్తీ వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలన్నారు. "ఈట్ రైట్ వాక్" నిర్వహించడంతో పాటు ఫుడ్ హాండ్లర్లకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 8న సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా గర్భిణీలకు వైద్య పరీక్షలు, హై రిస్క్ గర్భధారణపై వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 9న ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు, "రెడ్ రన్ వాక్"తో పాటు హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహారం పంపిణీ చేపట్టాలని తెలిపారు. ఏప్రిల్ 10న హోమియోపతి, ఆయుష్ డే సందర్భంగా యోగా ప్రదర్శనలు, వైద్య శిబిరాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 11న డ్రగ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మందుల సరైన వినియోగంపై ప్రజలకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డీపీఓ లక్ష్మీ రమాకాంత్, ఏసీపీ నరసింహారావు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో కళానాగ మహర్షి గురూజీ దర్శనం

### ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసిన వరంగల్



**వరంగల్, ఏప్రిల్ 4, 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలో ప్రసిద్ధిగాంచిన భద్రకాళి ఆలయం శనివారం సాయంత్రం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. హిమాలయాల నుండి విచ్చేసిన కళానాగ మహర్షి గురూజీ తన శిష్యులతో కలిసి వరంగల్ పట్టణంలోని భద్రకాళి ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో సందర్శించారు. గురూజీ రాకతో ఆలయ పరిసరాలు ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోగా, ఆయన దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా గురూజీ ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల ప్రాముఖ్యతపై గురూజీ తన శిష్యులకు మార్గదర్శనం చేసినట్లు సమాచారం. కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మయూరి రామేశ్వరరావు తదితరులు పాల్గొని గురూజీకి ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు, స్థానిక భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గురూజీ ఆశీస్సులు పొందారు.

# కేయూలో డా. లలిత కుమారిని హెచ్ఓడీగా నియమించాలంటూ విద్యార్థుల వినతి



**హన్మకొండ, 04 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లోని పొలిటికల్ సైన్స్ విభాగానికి విభాగాధిపతిగా (హెచ్ఓడీ) అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె. లలిత కుమారిని నియమించాలంటూ విద్యార్థి సంఘాలు వైస్ ఛాన్సలర్‌కు వినతిపత్రం సమర్పించాయి. సామాజిక, మానవతా దృక్పథంతో విశ్వవిద్యాలయం అభివృద్ధి దిశగా సాగుతున్న నేపథ్యంలో, అదే సూత్రాలను అనుసరించి డా. లలిత కుమారికి న్యాయం చేయాలని వారు కోరారు. 2004 సంవత్సరం నుంచి పొలిటికల్ సైన్స్ విభాగంలో పార్ట్‌టైమ్ అధ్యాపకురాలిగా చేరి, ప్రస్తుతం కాంట్రాక్టు ఆధారంగా కొనసాగుతున్న ఆమెకు 22 సంవత్సరాల బోధన అనుభవం ఉందని తెలిపారు. విభాగంలో సీనియర్ మహిళా అధ్యాపకురాలిగా ఉన్న డా. లలిత కుమారి అనేకసార్లు యూనివర్సిటీ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగానికి బదిలీ చేయాలని లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసిన విషయాన్ని కూడా వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకువచ్చారు. సామాజిక న్యాయం కోణంలో ఈ అంశాన్ని పరిగణించి, ఆమెను హెచ్ఓడీగా నియమించాలని విద్యార్థి సంఘాలు అభ్యర్థించాయి. మహిళా అధ్యాపకురాలికి న్యాయం చేస్తూ, విశ్వవిద్యాలయంలో సమానత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ, మంద భాస్కర్ మాదిగ, స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్, మారేపల్లి రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేటకు రైల్వే డివిజన్ ఇవ్వాలి


### దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్




**కాజీపేట, 04 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాజీపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ కాజీపేట రైల్వే జంక్షన్‌కు డివిజన్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. మార్చి 9న రైల్వే జీఎంకు వినతిపత్రం సమర్పించి, కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని, అలాగే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ అంశంపై రైల్వే అధికారులు లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిరంతర పోరాటంతోనే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాధ్యమైందని, ఏపీ పునర్విభజన చట్టంలో కూడా ఈ అంశం పొందుపరిచినట్లు తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ముందుచూపుతో ఉద్యమం చేపట్టినట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఆంధ్ర అధికారులు పెత్తనం కొనసాగిస్తున్నారని, కాజీపేట డివిజన్ విషయంలో జీఎంను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇండియన్ రైల్వేకు కాజీపేట స్టేషన్ కీలక కేంద్రంగా ఉండి అధిక ఆదాయం ఇక్కడి నుంచే వస్తోందని పేర్కొన్నారు. కాజీపేటకు వెంటనే డివిజన్ హోదా ప్రకటించకపోతే జీఎం కార్యాలయం ముందు, అలాగే కాంగ్రెస్, బీజేపీ ఎంపీల ఇళ్ల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వకపోతే, డివిజన్ ప్రకటన రాకపోతే ఫ్యాక్టరీ ప్రారంభాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

# పాఖాల్ అభయారణ్యాన్ని సందర్శించిన పీసీసీఎఫ్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ వినయ్ కుమార్



**వరంగల్, 04 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అధిపతి (పీసీసీఎఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ వినయ్ కుమార్, ఐఎఫ్ఎస్ శుక్రవారం పాఖాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అడవుల సంరక్షణ, పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. పర్యటనలో భాగంగా వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని పాఖాల్ బయోడైవర్సిటీ ప్రాంతం, భీమునిపాదం జలపాతం వద్ద జరుగుతున్న ఎకో-టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించారు. పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే అభయారణ్యంలో వన్యప్రాణుల ఆవాసాల రక్షణ, జీవవైవిధ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అడవుల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. గూడూరు వైల్డ్ లైఫ్ డివిజన్ పరిధిలోని పులిమడుగు, మడగూడ ప్రాంతాల్లో ఉన్న బేస్ క్యాంపులను సందర్శించి, ఫీల్డ్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. అటవీ రక్షణలో సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో డాక్టర్ డి. భీమా నాయక్ (సీసీఎఫ్ భద్రాద్రి), అనూజ్ (డిఎఫ్ఓ వరంగల్), విశాల్ బత్తుల (డిఎఫ్ఓ మహబూబాబాద్)తో పాటు సంబంధిత అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్శనతో అడవుల సంరక్షణకు మరింత బలోపేతం కలగడంతో పాటు ఎకో-టూరిజం అభివృద్ధికి ఊతం లభించనుంది.

# ముచ్చెర్ల క్రాస్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

### కేసు నమోదు, దర్యాప్తు ప్రారంభం

**హన్మకొండ/కేయూ, 04 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



వరంగల్ పరిసర ప్రాంతంలో అనుమానాస్పద పరిస్థితుల్లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి చెందడం కలకలం రేపింది. శనివారం ముచ్చెర్ల క్రాస్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ ఆర్) పక్కన ఒక వ్యక్తి మృతదేహం కనిపించిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే కేయూసీ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు చుట్టుపక్కల వారిని విచారించినప్పటికీ ఎలాంటి ఆధారాలు లభించలేదు. పోలీసుల ప్రాథమిక అంచనా ప్రకారం మృతుడి వయస్సు సుమారు 60 నుంచి 65 సంవత్సరాల మధ్య ఉండవచ్చని భావిస్తున్నారు. అతను పింక్ రంగు హాఫ్ టీషర్ట్, వైట్ లోయర్ ధరించి ఉండగా, వాకరూస్ సాండల్స్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి మార్చురీ ప్రిజర్వేషన్ గదికి తరలించి భద్రపరిచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తి గురించి ఎవరైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులను సంప్రదించాలని కేయూ ఇన్స్పెక్టర్ రవి కుమార్ ప్రజలను కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు 8712685004, 8712685115, 8712685089.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి తెలంగాణపై దాడి చేసినట్టే: డా. బండి రజిని కుమార్

**హన్మకొండ, 04 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ పార్టీ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు డా. బండి రజిని కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను కేవలం ఒక కార్యాలయంపై దాడిగా కాకుండా, యావత్ తెలంగాణపై జరిగిన దాడిగా పరిగణించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ దాడికి పాల్పడటం పూర్తిగా అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో గుండాయిజం పరిపాలన కొనసాగుతోందని, ఇదేనా ప్రజలకు అందిస్తున్న ప్రజాపాలన అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, గజ్వేల్ ఘటన ఇందుకు నిదర్శనమని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, దీనివల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. ఆ వ్యతిరేకతను మళ్లించేందుకు కాంగ్రెస్ హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించబోమని డా. బండి రజిని కుమార్ హెచ్చరించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: సీఈఓ సుదర్శన్ రెడ్డి

**హన్మకొండ, 02 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నేపథ్యంలో మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, బీఎల్వోలు, బూత్ ఏజెంట్ల అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పాల్గొన్నారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ సుమారు 65 శాతం పూర్తయిందని తెలిపారు. మిగతా ప్రక్రియను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే, ఎస్ఐఆర్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



బూత్ లెవల్ ఏజెంట్ల జాబితాను అందజేయాలని కోరగా, ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే జాబితా అందించినట్లు తెలిపారు. మిగతా రాజకీయ పార్టీలు కూడా త్వరగా తమ జాబితాలను సమర్పించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు నాకాబంది

ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు





**రామగుండం, 04 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

నేరాల నియంత్రణకు ముందస్తు చర్యల భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు విస్తృతంగా నాకాబంది నిర్వహించి ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ బి. రామ్ రెడ్డి సూచనలతో ఈ తనిఖీలు నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని జీఎం ఆఫీస్ వద్ద, 5 ఇంక్లైన్ చౌరస్తా, అడ్డగుంటపల్లి తదితర ప్రాంతాల్లో నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు చేశారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సి), డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువపత్రాలను పరిశీలించారు. అక్రమ రవాణా, నిషేధిత పదార్థాల రవాణా, గంజాయి వంటి మత్తు పదార్థాల చలామణి, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలను అరికట్టడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారు, అవసరమైన పత్రాలు లేని వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. అదేవిధంగా వాహనదారులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట విరుద్ధ కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా ఈ నాకాబంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు వెల్లడించారు.

# నర్సంపేటలో భారతీయ భాషా ఉత్సవం వైభవంగా నిర్వహణ




**నర్సంపేట, 04 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

నర్సంపేటలోని జెడ్పీహెచ్ఎస్ (జెడ్పీజెచ్ఎస్) పాఠశాలలో భారతీయ భాషా ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రమానంద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, లోకల్ బాడీ అదనపు కలెక్టర్ గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) రంగయ్య నాయుడు, ఏఎంఓ సుజన్ తేజ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రమానంద్ మాట్లాడుతూ, భారతదేశం అనేక భాషల సమ్మేళనంగా నిలిచిన గొప్ప దేశమని, ప్రతి భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ మాతృభాషను గౌరవిస్తూ, ఇతర భాషలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ, భాషలు మన సంప్రదాయాలను తరతరాలకు అందించే ముఖ్యమైన సాధనమని పేర్కొన్నారు. భారతీయ భాషల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లోకల్ బాడీ అదనపు కలెక్టర్ గణేష్ మాట్లాడుతూ, ప్రపంచీకరణ పెరుగుతున్న ఈ కాలంలో కూడా భారతీయ భాషల ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదని చెప్పారు. విద్యార్థులు తమ భాషపై గర్వంతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలోనే భాషా అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు. ఏఎంఓ సుజన్ తేజ మాట్లాడుతూ, భాషలను కేవలం చదువుగా కాకుండా జీవన విధానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. భారతీయ భాషల ద్వారా జాతీయ ఐక్యత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు---నృత్యాలు, నాటికలు, గేయాలు---హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. భిన్న భాషల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ ఉత్సవం ద్వారా విద్యార్థుల్లో భారతీయ భాషల పట్ల గౌరవం, ఆసక్తి పెంపొందించడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ సారయ్య, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస్, డీసీఈబీ సెక్రటరీ కృష్ణమూర్తి, ఉల్లాస్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు, ఆఫీస్ సూపరింటెండెంట్ బాబ్జి, ఉపాధ్యాయులు చక్రవర్తుల శ్రీనివాస్, గుండు రవి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సారంగపాణి, స్వామి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో తూకాలు, కొలతలపై ఆకస్మిక తనిఖీలు

నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై కేసులు

**వరంగల్, 04 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**



వరంగల్ జిల్లాలో వినియోగదారుల హక్కులను పరిరక్షించే దిశగా జిల్లా లీగల్ మెట్రోలజీ శాఖ శనివారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె. మనోహర్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో గ్యాస్ ఏజెన్సీలు, కిరాణా దుకాణాలు తదితర వ్యాపార సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఈ




తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో భాగంగా ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలలో గ్యాస్ సిలిండర్ల తూకాన్ని తిరిగి కొలిచి పరిశీలించగా, వినియోగదారులకు సరఫరా చేస్తున్న సిలిండర్లు సరైన తూకంతోనే ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. అదేవిధంగా అక్కడ వినియోగంలో ఉన్న తూకం యంత్రాలను సరిచూసి, లీగల్ మెట్రోలజీ శాఖ ముద్ర లేకుండా ఉపయోగిస్తున్న రెండు యంత్రాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేశారు. ఇక కిరాణా దుకాణాల్లో విక్రయిస్తున్న నూనె ప్యాకెట్ల తూకాలను కూడా పరిశీలించగా అవి నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లు తేలింది. అయినప్పటికీ తూకాలు, కొలతలకు సంబంధించిన నిబంధనలు పాటించని కొంతమంది వ్యాపారులను గుర్తించి మొత్తం ఐదు కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె. మనోహర్ మాట్లాడుతూ, వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువుల తూకం, కొలతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా తూకంలో తేడాలు లేదా మోసపూరిత చర్యలు గమనించినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, నిబంధనలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి.. సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు చెందిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని, ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆయన ఆరోపించారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. "పట్టపగలే అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు బీహార్ గ్యాంగ్‌లను తలపిస్తోంది. ప్రజాప్రతినిధుల కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్టా, లేనట్టా?" అని ప్రశ్నించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిందా? అని నిలదీశారు. "ఒకవైపు 'హేట్ స్పీచ్ బిల్' పేరుతో ప్రతిపక్షాల నోరు నొక్కుతూ, మరోవైపు తమ గూండాలతో దాడులు చేయించడమేనా ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం పేరుతో గూండా రాజ్యాన్ని అమలు చేస్తారా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటూ, ఇక్కడి పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా అనే అనుమానం కలుగుతోందని అన్నారు.

# ఆలయాలు,మసీదు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మంజుల అరవింద లింబావళి





**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ ఆలయాలు,మసీదు నిర్మాణ పనులను శనివారం రోజు మహదేవపుర నియోజకవర్గ ఎమ్మెల్యే మంజుల అరవింద్ లింబావాలి, మరియు కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబావాలి భూమి పూజలు నిర్వహించారు. వర్తూర్ జూనియర్ కళాశాల ఎదుట నిర్మించనున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులు, ఎమ్మెల్యే శ్రీమతి మంజుల అరవింద లింబావళి చేతుల మీదుగా భూమి పూజ చేసి ప్రారంభించారు. హైస్కూల్ ముందు రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఖాళీ చేయించారు. శనివారం రోజు ధార్మిక పద్ధతుల్లో ఆలయ నిర్మాణం ప్రారంభమైంది. వర్తూరులో జూనియర్ కళాశాల కోసం నిర్మిస్తున్న కొత్త గది నిర్మాణానికి, వర్తూరు - సోరహునసే రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ ద్రౌపదమ్మ ధర్మరాయస్వామి ఆలయ కొత్త ప్రధాన ద్వారం, వర్తూరు - సోరహునసే రోడ్డు సమీపంలోని మార్కెట్ పనులను, వర్తూరులో నిర్మించనున్న కొత్త మసీదు పనులను, వర్తూర్ గాంధీ సర్కిల్ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పనులను, వర్తూరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొత్త తరగతి గది నిర్మాణ పనులను, వర్తూరులోని పాత మార్కెట్ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ పనులన భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మండల అధ్యక్షుడు శ్రీధర రెడ్డి, రాజేష్ ఎల్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రియురాలితో కలిసి వెళ్లి ఓయో గదిలో యువకుడి ఆత్మహత్య.. కేపీహెచ్ బీలో ఘటన!

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రియురాలితో కలిసి ఓయో రూమ్ కు వెళ్లిన ఓ యువకుడు ఆ గదిలోనే ఉరి వేసుకున్నాడు. ఆకలిగా ఉంది టిఫిన్ తీసుకురమ్మంటూ ప్రియురాలిని బయటకు పంపి ఈ దారుణానికి పాల్పడ్డాడు. త్వరలో పెళ్లి పీటలు ఎక్కాల్సిన యువకుడు ఉరివేసుకుని మరణించిన ఈ విషాద ఘటన కేపీహెచ్ బీలోని ఓ ఓయో గదిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లాకు చెందిన వనమాల లోకేశ్, తాను ప్రేమించిన అంబికతో కలిసి అడ్డగుట్టలోని ఓ ఓయో గదిని అద్దెకు తీసుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత ఆకలిగా ఉందని, టిఫిన్ తీసుకురావాలని అంబికను బయటకు పంపాడు. ఆమె తిరిగి వచ్చి చూసేసరికి గదికి లోపలి నుంచి గడియ పెట్టి ఉంది. ఎంత పిలిచినా స్పందన లేకపోవడంతో, హోటల్ సిబ్బంది సహాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా, లోకేశ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. లోకేశ్ కొంతకాలంగా చింతల్ గణేష్ నగర్‌లో నివసిస్తూ ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. గతంలో పనిచేసిన చోట అంబికతో పరిచయం ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల పెద్దలు వీరి వివాహానికి పచ్చజెండా ఊపారు. పెళ్లికి అన్ని అడ్డంకులు తొలగిపోయిన ఈ తరుణంలో లోకేశ్ ఎందుకు ఇంతటి కఠిన నిర్ణయం తీసుకున్నాడనేది మిస్టరీగా మారింది. ఆత్మహత్యకు ముందు లోకేశ్ తన స్నేహితుడికి వాట్సాప్‌లో 'మిస్ యూ బాయ్' అని మెసేజ్ పంపి, తన లొకేషన్‌ను షేర్ చేసినట్లు తెలిసింది. లోకేశ్ సోదరుడు ప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అంబికతో పాటు ఇరు కుటుంబ సభ్యులను విచారిస్తూ, ఆత్మహత్యకు దారితీసిన కారణాలను శోధిస్తున్నారు.


# కందిపప్పు ఎక్కువగా తింటున్నారా..?



మన రోజువారీ ఆహారంలో కందిపప్పు ముఖ్యమైన భాగం. కానీ ఇటీవల కల్తీ సమస్య పెరుగుతోంది. కేసరి పప్పు అనే విషపూరిత పదార్థాన్ని దీనిలో కలుపుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది అంటున్నారు. మన ఆహారంలో ప్రోటీన్ ప్రధానమైన మూలకం. దానిని అందించేవాటిలో పప్పులు ముఖ్యమైనవి. అందులోను కందిపప్పు మన భారతీయ ఆహారంలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ముఖ్యంగా సాంబార్, పప్పు కూరలు తయారీలో కందిపప్పును విరివిగా ఉపయోగిస్తారు. కానీ ప్రస్తుతం దీనిలో కల్తీ ఎక్కువవుతోందనే సమాచారం ఆందోళన కలిగిస్తోంది. కేసరి పప్పు అనే రసాయనాలతో కలిపిన విషపూరిత పప్పును కల్తీ చేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమని, దీని వల్ల తీవ్రమైన నరాల సమస్యలు, క్యాన్సర్ వంటి జబ్బులు వస్తాయని సూచిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో మార్కెట్లో లభిస్తున్న కందిపప్పులో కేసరి పప్పును కలుపుతున్నట్లు గుర్తించారు. ఈ కేసరి పప్పు అసలు తినదగినది కాదు. ఇది కలుపు మొక్కల ద్వారా పెరిగే విషపూరిత పదార్థం. దీన్ని తినడం వల్ల ముఖ్యంగా నరాల వ్యవస్థ దెబ్బతింటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని ఎక్కువగా తింటే కాళ్లు, చేతులు నెమ్మదిగా పని చేయకపోవడం, నడవలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి. దీన్ని లాథిరిజం అని అంటారు. దీని ప్రభావం శాశ్వతంగా ఉండే ప్రమాదం ఉంది. అంతేకాకుండా వ్యాపారులు ఈ కల్తీని గుర్తించకుండా ఉండేందుకు టార్ట్రాజిన్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తున్నారు. ఇది ఒక రకమైన ఆహార రంగు పదార్థం. దీని వల్ల క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. దీని ప్రభావం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. కేసరి పప్పు కందిపప్పును పోలి ఉంటుంది. అయితే దీని ఆకారం కొద్దిగా చతురస్రాకారంలో ఉంటుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ధరలో లభించే ఈ పప్పును అసలు కందిపప్పులో కలిపి అమ్ముతున్నారు. దీని వల్ల సామాన్య వినియోగదారులకు అసలు పప్పు, కల్తీ పప్పు మధ్య తేడా గుర్తించడం కష్టం అవుతోంది. ఇంట్లోనే ఈ పప్పులో కల్తీ ఉందో లేదో సులభంగా పరీక్షించుకోవచ్చు. దాని కోసం 10 గ్రాముల పప్పులో 25 మి.లీ నీరు పోసి, 5 మి.లీ హైడ్రోక్లోరిక్ ఆమ్లం వేసి చిన్న మంటపై వేడి చేయాలి. ఈ ప్రక్రియలో నీటి రంగు మారితే ఆ పప్పులో కల్తీ ఉందని అర్థం. అదనంగా సహజమైన కందిపప్పు నునుపుగా, గుండ్రంగా ఉంటుంది. అయితే కల్తీ కేసరి పప్పు త్రికోణాకారంలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజు మనం తినే ఆహార పదార్థాలు మానవ ఆరోగ్యానికి ముప్పు కలిగించకూడదు. కాబట్టి నాణ్యమైన పప్పును మాత్రమే కొనుగోలు చేయాలి. గుర్తింపు పొందిన బ్రాండ్‌లను ఉపయోగించడం ఉత్తమం. మార్కెట్లో తక్కువ ధరకు లభించే నాణ్యత లేని పప్పులను కొనడం మానుకోవాలి.

# పుచ్చకాయలోని తెల్లని భాగం పొరబాటున ఎప్పుడైనా తినేశారా?

చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. వేసవిలో ప్రకృతి ప్రసాదించిన అద్భుత వరం పుచ్చకాయ. పండ్ల రారాజు మామిడి, లిచీ, పుచ్చకాయ వంటి అన్ని రకాల పండ్లు ఈ కాలంలో అధికంగా వస్తాయి. ముఖ్యంగా వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించడంలో పుచ్చకాయకు మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదు. అయితే మనలో చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. ఇందులో సిట్రుల్లైన్ అనే ఒక రకమైన అనావశ్యక అమైనో ఆమ్లం ఉంటుంది. పుచ్చకాయలోని తెల్లని భాగం తినడం వల్ల శరీరంలో దీని స్థాయి పెరుగుతుంది. సిట్రులిన్ మన రక్త నాళాలను విస్తరిస్తుంది. యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం సిట్రుల్లైన్ కండరాలకు ఆక్సిజన్ అందిస్తుంది. ఫలితంగా పనితీరు పెరుగుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ హైపర్‌టెన్షన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. పుచ్చకాయలోని తెలుపు, ఇతర భాగాలు పెద్దలలో అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయనే సంగతి తెలిసిన విషయమే. ఫైబర్ ప్రేగు కదలికలకు సహాయపడుతుంది. పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు త్వరగా కడుపు నింపుతాయి. ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. బరువును నియంత్రించడంలో సహాయపడతాయి.



# డయబెటిస్‌తో బాధపడుతున్నారా?

డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఈ రోజుల్లో హై బ్లడ్ షుగర్ లేదా డయాబెటిస్ సమస్య చాలా మంది వ్యక్తులలో సాధారణంగా కనిపిస్తోంది. ఈ వ్యాధికి పూర్తి స్థాయి నివారణ లేనప్పటికీ దీనిని నియంత్రణలో ఉంచడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి ప్రజలు అనేక రకాల ఇంటి చిట్కాలను పాటిస్తారు. మందులను ఉపయోగిస్తారు. అయితే, ఉల్లిపాయలు తినడం కూడా డయాబెటిస్ రోగులకు చాలా మేలు చేస్తుందని తెలుసుకోవడం ఆసక్తికరం. ఉల్లిపాయల్లో ఫోలేట్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఉల్లిపాయలను వంటలో వేసుకుని తినవచ్చు. కానీ పచ్చి ఉల్లిపాయలు తినడం ఇంకా ఎక్కువ ప్రయోజనకరం. ఉల్లిపాయల్లో ఉండే క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ గుణం రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని తినడం వల్ల శరీరం గ్లూకోజ్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచవచ్చు. ఉల్లిపాయల గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు డయాబెటిస్ రోగులకు ఎంతో మంచివి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచవు. అందుకే పచ్చి ఉల్లిపాయలను నిరభ్యంతరంగా తినవచ్చు. డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఉల్లిపాయల్లోని సల్ఫర్ సమ్మేళనాలు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో, బరువు తగ్గడంలో కూడా ఉల్లిపాయలు ఉపయోగపడతాయి. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ రోగులకు బరువును నియంత్రణలో ఉంచడం చాలా ముఖ్యం. ఉల్లిపాయలను కూరల్లో




కలిపి తినవచ్చు లేదా సలాడ్‌గా కూడా సేవించవచ్చు. డయాబెటిస్ రోగులకు ఉల్లిపాయలు ఒక సహజమైన, సులభమైన ఆహార ఎంపిక. దీనిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంతో పాటు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని డైట్‌లో చేర్చే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ముఖ్యంగా డయాబెటిస్‌తో ఇబ్బంది పడేవారు వైద్యులను సంప్రదించాలి.

## ఈ పండ్లు తింటే జీవితంలో గుండె జబ్బులు రావ్..




నేటి కాలంలో ఆరోగ్యంగా ఉండటం పెను సవాలే. మారిన జీవన శైలి, అనారోగ్యకరమైన ఆహారం ఆరోగ్య సమస్యలను పెంచుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరినీ హడలెత్తిస్తున్న ప్రధాన సమస్య గుండె సమస్యలు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దీని బారీన పడుతున్నారు. నేటి కాలంలో గుండె జబ్బులు పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరినీ ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది యువకులు, చిన్న పిల్లలు గుండెపోటుతో మృతి చెందారు. దీనికంతటికీ కారణం మనం తినే ఆహారాలు, మన తప్పుడు దిన చర్యలే కారణం అంటున్నారు నిపుణులు. అందువల్ల, గుండె జబ్బులను ఎలా నివారించాలో నిపుణులు కొన్ని సలహాలు ఇస్తున్నారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం చాలా అవసరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహదం చేసే 5 రకాల పండ్లు ఇవే. బ్లూబెర్రీస్‌లో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. రక్తపోటును తగ్గిస్తుంది. యాపిల్స్ ఫైబర్ కు మంచి మూలం. గుండెకు మేలు చేసే ఆమ్లాలు ఇందులో అధికంగా ఉంటాయి. పెక్టిన్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను సక్రమంగా ఉంచుతుంది. ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దానిమ్మ గుండె ఆరోగ్యానికి మేలు చేసే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. దీన్ని తినడం రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. గుండె సామర్థ్యం పెరుగుతుంది. రక్తపోటు, పిత్త సమతుల్యతను కాపాడుకోవడం సాధ్యమవుతుంది.అవకాడోలు గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటాయి. ఇందులో పొటాషియం, విటమిన్ కె అధికంగా ఉంటాయి. ఇందులో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడో జీర్ణక్రియ, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

## ఈ సమస్యలు ఉన్నవారు ఖర్జూర పండ్లు తినకూడదు..!



ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన అనేక తీవ్రమైన సమస్యలు తొలగిపోతాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో ఖర్జూరాన్ని చేర్చుకోవాలని సలహా ఇస్తారు. నిపుణుల ప్రకారం.. సరైన మోతాదులో సరైన విధానంలో ఈ డ్రై ఫ్రూట్‌ను ఆహార ప్రణాళికలో చేర్చుకుంటే మొత్తం ఆరోగ్యం చాలా వరకు మెరుగుపడుతుంది. అయితే, ఖర్జూరం తినడం వల్ల కొందరి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం కూడా పడవచ్చు. అందువల్ల కొన్ని సందర్భాల్లో ఈ వారు ఖర్జూరాన్ని ఆహారంలో తీసుకోకుండా ఉండాలి. ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. అలాగే, అధిక మోతాదులో ఖర్జూరం తీసుకోవడం వల్ల మీ బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఊబకాయం నుండి విముక్తి పొందాలనుకుంటే ఖర్జూరం తినడం మానుకోవడం మంచిది. డయేరియా సమస్యతో బాధపడుతున్న రోగులు కూడా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకుండా ఉండాలి. ఖర్జూరంలో ఉండే కొన్ని పదార్థాలు డయేరియా సమస్యను మరింత పెంచే పని చేస్తాయి. అంతేకాకుండా అధిక మోతాదులో ఖర్జూరం తినడం వల్ల మలబద్ధకం సమస్య కూడా పెరగవచ్చు. గర్భం దాల్చిన సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఇలాంటి పరిస్థితిలో గర్భిణీ స్త్రీలు కూడా ఎక్కువగా ఖర్జూరం తినకూడదు. వైద్యుడి సలహా లేకుండా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకపోవడమే మంచిది. అంతేకాకుండా ఖర్జూరం తినడం వల్ల అలర్జీ ఉంటే ఈ డ్రై ఫ్రూట్‌ను మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే కొన్ని పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. దీన్ని సమతుల్యంగా తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరంగా చూద్దాం!

## రాత్రి భోజనంలో అన్నం తింటున్నారా?



దాదాపు ప్రతి ఇంటిలోనూ అన్నం ప్రధాన ఆహారం. చాలా మంది మధ్యాహ్నం, రాత్రి భోజనానికి అన్నం తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రిపూట అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదా? అనే సందేహం పలువురికి ఉంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బియ్యం మన శరీరానికి శక్తిని, అవసరమైన పోషకాలను అందిస్తున్నప్పటికీ రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. బియ్యంలో సాధారణంగా కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. అయితే రాత్రిపూట మన శారీరక శ్రమ చాలా తక్కువగా ఉంటుంది కాబట్టి, కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు పేరుకుపోతాయి. అంతేకాకుండా నిద్రలో శరీర జీవక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల అదనపు కేలరీలను బర్న్ చేయడం కష్టమవుతుంది. ఇది కాలక్రమేణా బరువు పెరగడానికి దారితీస్తుంది. తెల్ల బియ్యం అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. దీని అర్థం ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ముఖ్యంగా మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి రాత్రి భోజనంలో అన్నం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. కాలక్రమేణా ఇది టైప్ 2 డయాబెటిస్, ఇతర జీవక్రియ రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, మంచి ఆహారాన్ని ఎంచుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి మంచి మార్గం. చాలా మందికి రాత్రి భోజనంలో అన్నం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అంతేకాకుండా బియ్యంలోని కార్బోహైడ్రేట్లు జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో జీర్ణక్రియ సరిగా లేని వారికి, రాత్రి భోజనానికి అన్నం తినడం వల్ల ఆమ్లత్వం, ఆపాన వాయువు ఏర్పడతాయి. ఇది మీ నిద్రను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. బియ్యంలో నిద్రను ప్రోత్సహించే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉండటం వల్ల ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రాత్రిపూట క్రమం తప్పకుండా అన్నం తినడం వల్ల పొట్ట దగ్గర కొవ్వు పెరుగుతుంది. తెల్ల బియ్యంలో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇందులో ఫైబర్ తక్కువగా ఉంటుంది. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల బొడ్డు చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. బియ్యం బదులుగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవచ్చు. రాత్రిపూట రోటీ లేదా చపాతీ, రాగి, కూరగాయల సూప్ వంటి ఆహారాలు తినడానికి ప్రయత్నించాలి.





# మేఘాంశ్ శ్రీహరి కొత్త సినిమా 'ఆస్మాన్'.. ఘనంగా ప్రారంభం

విలక్షణ నటుడు స్వర్గీయ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా 'ఆస్మాన్' అనే కొత్త చిత్రం శనివారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. శ్రీ క్లింకార సెల్యులాయిడ్స్ పతాకంపై వెంకటేష్ కొండారు, శ్రీకాంత్ మన్నెం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ నందన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యువ కథానాయకులు సాయి దుర్గ తేజ్, సందీప్ కిషన్, విష్వక్సేన్, నార్నె నితిన్, రోషన్ కనకాల, తిరువీర్, నటి/నిర్మాత నిహారిక కొణిదెల ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు. ముహూర్తపు సన్నివేశానికి సాయి దుర్గ తేజ్ క్లాప్ కొట్టగా, సందీప్ కిషన్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిహారిక కొణిదెల చిత్ర యూనిట్‌కు స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ.. తన సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన సాయి తేజ్, సందీప్ కిషన్, నిహారిక సహా అందరికీ ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడు రామ్ నందన్ అద్భుతమైన కథ చెప్పారని, ఈ చిత్రంతో తాము బ్లాక్‌బస్టర్ కొట్టబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు రామ్ నందన్ మాట్లాడుతూ.. "తెలుగులో 'ఆస్మాన్' నా తొలి చిత్రం. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు. ఇది ఒక సీట్ ఎడ్జ్ థ్రిల్లర్. మూడు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ పూర్తి చేస్తాం" అని వివరించారు. నిర్మాత వెంకటేశ్ కొండారు మాట్లాడుతూ.. "మూడేళ్లుగా మంచి కథ కోసం ఎదురుచూస్తున్నాం. దివంగత కోడి రామకృష్ణ గారి శిష్యుడైన రామ్ నందన్ ఏడాది క్రితం ఈ కథ చెప్పారు. ఆయన గతంలో అరబిక్ సినిమాకు కూడా దర్శకత్వం వహించారు. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ కథకు మేఘాంశ్ సరిగ్గా సరిపోతారని భావించాం. మే నెల నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం" అని తెలిపారు. మరో నిర్మాత శ్రీకాంత్ మన్నెం మాట్లాడుతూ.. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందిస్తుండగా, షోయబ్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.

# 'ఆదిపురుష్' లాంటి తప్పుచేయకండి: విందూ దారా సింగ్



దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో, దివంగత నటుడు దారాసింగ్ కుమారుడు విందు దారాసింగ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. గతంలో రామానంద్ సాగర్ 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడిగా మెప్పించిన దారాసింగ్ వారసుడిగా విందూ దారాసింగ్ ఈ కొత్త చిత్రంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తూనే, గత చేదు అనుభవాలను గుర్తు చేశారు. "రామానంద్ సాగర్ తీసిన రామాయణం ఒక చరిత్ర. అది ఎప్పటికీ నంబర్ వన్. నితీష్ తివారీ సినిమా ఆ స్థాయిని అందుకుంటే రికార్డులు తిరగరాయడం ఖాయం" అని విందూ దారాసింగ్ అన్నారు. ఇదే సమయంలో కొంతకాలం కిందట వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఆయన తీవ్రంగా విమర్శించారు. "ఆదిపురుష్ ట్రైలర్ చూడగానే అది ఫ్లాప్ అని నాకు అర్థమైపోయింది. అందులో అసలు ఏం చూపించారో ఎవరికీ అర్థం కాలేదు. ముఖ్యంగా హనుమంతుడి వంటి పవిత్ర పాత్రల విషయంలో అనవసర మార్పులు చేయకూడదు" అని పేర్కొన్నారు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి పక్కకు జరిగినా, పాత్రలను అసురుల తరహాలో వికృతంగా చూపించినా జనాలు అస్సలు అంగీకరించరని స్పష్టం చేశారు. ఇక, రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న రామాయణ్ చిత్రం విశేషాలు చూస్తే... దాదాపు రూ. 4 వేల కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మాత నమిత్ మల్హోత్రా ఈ పౌరాణిక దృశ్యకావ్యాన్ని నిర్మిస్తున్నారు. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా కన్నడ స్టార్ యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్ర మొదటి భాగం 2026 దీపావళి కానుకగా విడుదల కానుంది. రెండో భాగం 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది.



# హద్దులు దాటేంత పిచ్చి ప్రేమలో పడాలనుంది: మృణాల్ ఠాకూర్

'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్, తన ప్రేమ అభిప్రాయాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హద్దులు దాటేంత పిచ్చి ప్రేమలో పడాలనుందని, తన కోసం అన్ని సరిహద్దులు చెరిపేసే వ్యక్తి ఇంకా తన జీవితంలోకి రాలేదని ఆమె అన్నారు. అడివి శేష్‌తో కలిసి ఆమె నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ప్రచార కార్యక్రమం ముంబైలో జరిగింది. అందులో భాగంగా మీడియా అడిగిన ప్రశ్నకు ఆమె ఈ విధంగా స్పందించారు. "జీవితంలో అన్ని హద్దులు దాటేలా ప్రేమించే వ్యక్తి త్వరలోనే వస్తాడు. అప్పుడు ఏం జరుగుతుందో నేనే మీకు చెబుతాను" అంటూ ఆమె నవ్వుతూ సమాధానమిచ్చారు. షానీల్ డియో దర్శకత్వంలో సువిన్ ఎస్. సోమశేఖర్ నిర్మిస్తున్న 'డెకాయిట్' చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మృణాల్ తన కెరీర్‌ను 'కుంకుమ్ భాగ్య' వంటి టెలివిజన్ సీరియళ్లతో ప్రారంభించారు. ఆ తర్వాత 'సూపర్ 30', 'జెర్సీ' వంటి హిందీ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, 'సీతారామం' చిత్రంలో ఆమె పోషించిన సీత పాత్రకు దేశవ్యాప్తంగా విశేష ప్రశంసలు దక్కాయి. ఇటీవల, నటుడు ధనుష్‌తో మృణాల్ డేటింగ్‌లో ఉన్నట్లు ఊహాగానాలు వస్తున్నాయి. ఓ కార్యక్రమంలో వీరిద్దరూ కలిసి కనిపించడంతో ఈ వార్తలు మరింత ఊపందుకున్నాయి. అయితే, ఈ రూమర్స్‌పై మృణాల్ గానీ, ధనుష్ గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.